క్లుప్తంగా

పీహెచ్‌సీ వైద్యుడిగా రాధాకిషన్



తొగుట(దుబ్బాక): ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడిగా రాధాకిషన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన శృతి ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లారు. దీంతో తొగుటకు రాధాకిషన్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందిస్తామని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



సమీనా సుల్తానా

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డి పీహెచ్‌సీ కేంద్రంలో అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ సమీనా సుల్తానా కోరారు. మిరుదొడ్డి పీహెచ్‌సీ డాక్టర్‌గా సమీనా సుల్తానా మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం లభిస్తుందన్నారు. పీహెచ్‌సీ పరిధిలోని ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి రోగాల భారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.

పీఆర్టీయూ కేలండర్ ఆవిష్కరణ

చేర్యాల(సిద్దిపేట): పీఆర్టీయూటీఎస్ 2023 సంవత్సర కేలండర్‌ను మంగళవారం పట్టణ కేంద్రంలోని బాలికల పాఠశాలలో మండల అధ్యక్షుడు జంగ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే.వీ.ఎస్.రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల హెచ్‌ఎం మంజు భార్గవి చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రాజయ్య, జిల్లా కార్యదర్శి రామరాజు, ఉపాధ్యాయులు సుజాత, మాధవరెడ్డి, పరమేశ్వరయ్య, శుభాకర్‌రెడ్డి, మమత, ఉమాదేవి, సాజిదా తదితరులు పాల్గొన్నారు.

అలరించిన రంగవల్లులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం, హుస్నాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహిళా విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, మహాసభ జిల్లా అధ్యక్షుడు నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి, తణుకు ఆంజనేయులు, రాష్ట్ర మహిళా కార్యదర్శి నాగరాణి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, గౌరిశెట్టి సునీత, గౌరిశెట్టి సత్యానారాయణ, కొత్త శ్రీనివాస్, విజయలక్ష్మి, లత తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటల పరిశీలన



పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన రైతు బల్‌రాం వానాకాలంలో మూడెకరాల భూమిలో సదానంద్ పత్తి విత్తనాలను సాగు చేశారు. కాగా పంటకు కాత, పూత రాకపోవడంతో నెల క్రితం రైతు వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకపోగా మండల ఏఓ పంటను పరిశీలించారు. ఇందులో భాగంగానే మంగళవారం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్ రైతు పత్తి పంటను పరిశీలించారు. ఏ విత్తనాలు.. ఏ రకం.. ఏ మందును పిచికారీ చేశారా అనే వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చెట్టు కొలతను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ల్యాబ్‌లో పరీక్షించి తర్వాత పంట నష్టంపై అంచనా వేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉమారాణి, ఏఓ వసంతరావు, ఏఈఓ శరణ్య, సర్పంచ్ భాను ప్రకాశ్‌రావు, రైతులు పాల్గొన్నారు.

కార్మికులకు దుప్పట్లు పంపిణీ

ములుగు(గజ్వేల్): సేవా కార్యక్రమాలలో రోటరీ క్లబ్ ఎప్పటికీ ముందుంటుందని గజ్వేల్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఏనుగు బాపురెడ్డి పేర్కొన్నారు. ములుగు మండలం చిన్నతిమ్మాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులకు క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కర్ణాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, క్లబ్ కోశాధికారి నర్సింహారెడ్డి, సభ్యులు సాయిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చిరంజీవి, బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయకులు మహేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే



హుస్నాబాద్: నివాళులర్పిస్తున్న వివిధ ప్రజా సంఘాల నాయకులు



చిన్నకోడూరులో..

జిల్లా వ్యాప్తంగా సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, వివిధ కార్యాలయాల్లో, చౌరస్తాల్లో ఆమె చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయురాలిగా, రచయిత్రిగా నిమ్నవర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి మరువలేనిదని పలువురు పేర్కొన్నారు. సంఘ సంస్కర్తగా, దేశ తొలి ఉపాధ్యాయురాలిగా ఆమె దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని, పూలే జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ సంఘాల నాయకులు, పలు పార్టీల కార్యకర్తలు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మిరుదొడ్డిలో..



దుబ్బాకటౌన్: కేక్ కట్‌చేస్తున్న అంబేడ్కర్ సేవాసమితి సభ్యులు



సిద్దిపేట ఎడ్యుకేషన్: మాట్లాడుతున్న అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్



నంగునూరు(సిద్దిపేట): ఎంపీడీఓ కార్యాలయంలో..



సిద్దిపేటకమాన్: నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



కొమురవెల్లి ప్రభుత్వ పాఠశాలలో..



చేర్యాల(సిద్దిపేట): మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్, తదితరులు

శక్తి కేంద్రాలను బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న పరశురాములు

చిన్నకోడూరు(సిద్దిపేట): బీజేపీ బలోపేతానికి శక్తి కేంద్రాలు, బూత్ కమిటీలు చురుగ్గా పని చేసేలా చూడాలని బీజేపీ మండల అధ్యక్షుడు పిట్ల పరశురాములు పేర్కొన్నారు. మంగళవారం చిన్నకోడూరులో శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూత్ కమిటీలను బలోపేతం చేస్తూ బీజేపీని ప్రతీ గడపకూ తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు అండగా నిలవాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న సర్కారుపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి భూమేశ్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, నాయకులు భాస్కర్, నిమ్మల శ్రీనివాస్, అక్కి సంతోష్, రమేశ్, చంద్రం, నాగరాజు, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్, ఎస్‌ఐ ఫిజికల్ ట్రైనర్లకు సన్మానం



ట్రైనర్లను సత్కరిస్తున్న ఏసీపీ రమేశ్

గజ్వేల్: పట్టణంలోని హౌసింగ్ బోర్డు మైదానంలో నిర్వహించిన కానిస్టేబుల్, ఎస్‌ఐ దేహదారుఢ్య పరీక్షల్లో శిక్షణ పొందిన 216 మంది అభ్యర్థుల్లో 163 మంది ఫైనల్ టెస్ట్‌కు అర్హత సాధించినట్లు స్థానిక ఏసీపీ నారాయణ వెల్లడించారు. మంగళవారం శిక్షణలో ట్రైనర్లుగా వ్యవహరించిన ఫిజికల్ డైరెక్టర్ ఎలియాస్‌రావు, పీఈటీలు నగేశ్, అనంతచారి, ఆర్ఎస్‌ఐ బాలకృష్ణలను తన కార్యాలయంలో అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రిలిమినరీ పరీక్షల్లో పాసైన అభ్యర్థులకు మంత్రి హరీశ్‌రావు సహకారంతో పట్టణంలోని హౌజింగ్ బోర్డు మైదానంలో ఫిజికల్ ట్రైనింగ్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఇదే క్రమంలో శిక్షణ పొందిన 216మందిలో 163మంది ఫైనల్ టెస్ట్‌లకు ఎంపిక కావడం సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో అభ్యర్థులు ఫైనల్ టెస్ట్‌ల్లోనూ ఉత్తీర్ణులు కావాలని ఏసీపీ ఆకాంక్షించారు.

చదువుతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు



ప్రశ్నాపత్రం ఆవిష్కరిస్తున్న సర్పంచ్, ఉపాధ్యాయులు

దుబ్బాక: చదువుకుంటేనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని రాయపోల్ మండలం వడ్డేపల్లి సర్పంచ్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర సోషల్ ఫోరం ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష ప్రశ్నాపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలంటే నిరంతర అభ్యసనం తప్పనిసరన్నారు. పదో తరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధించే విద్యార్థులకు రూ.10వేల నగదు బహుమతి అందిస్తామని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్, ప్రసాద్, వేణు తదితరులున్నారు.

అంబులెన్స్ సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేత



టెక్నీషియన్ మహేందర్‌కు ప్రశంస పత్రం అందిస్తున్న సీపీ శ్వేత

కొండపాక(గజ్వేల్): సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో పోలీస్ కానిస్టేబుళ్ల ఉద్యోగాల కోసం 2022 డిసెంబర్ 22 నుంచి 2023 జనవరి 03 వరకు నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షల నిర్వహణలో పలువురు యువతీ యువకులు చిన్న చిన్న ప్రమాదాలకు గురవగా ప్రథమ చికిత్సలు అందించడం, అంబులెన్సులో సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడంలో స్థానిక, నంగునూరు మండలాల 108 అంబులెన్స్ సిబ్బంది పని చేశారు. వీరి సేవలను గుర్తించిన పోలీస్ కమిషనర్ శ్వేత మంగళవారం స్థానిక అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ మహేందర్, నంగునూర్ మండలం అంబులెన్స్ పైలెట్ మల్లేశ్‌లను అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు. దీంతో పాటు కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం, జిల్లా కో–ఆర్డినేటర్ కుమారస్వామిలు రెండు మండలాల అంబులెన్స్ సిబ్బందిలను అభినందించారు.

సరస్వతీ సన్నిధిలో నవోదయ విద్యార్థులు



వర్గల్ కొండపైన వీణపాని సన్నిధిలో నవోదయ విద్యార్థులు

వర్గల్(గజ్వేల్): పర్యాటక ప్రాధాన్యత కలిగిన వర్గల్ విద్యాసరస్వతీ క్షేత్రాన్ని మంగళవారం స్థానిక నవోదయ విద్యార్థులు సందర్శించారు. పర్యాటక ప్రాంత పర్యటనలో భాగంగా ఆరోతరగతి విద్యార్థులు ప్రిన్సిపాల్ రమేశ్‌రావు, ఉపాధ్యాయులతో కలిసి సరస్వతీ క్షేత్రం నిలువైన శంభునికొండకు చేరుకున్నారు. చదువుల తల్లి ఆశీస్సులు పొందారు. శంభులింగేశ్వరుడు, వేంకటేశ్వరుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడు, లక్ష్మీగణపతి, శనీశ్వరాలయాలు సందర్శించారు. క్షేత్ర ప్రాశస్త్యం తదితర అంశాలు తెలుసుకున్నారు. కొండపైన భారీ వీణపాని విగ్రహం వద్ద ఫొటోలు దిగి తమ జ్ఞాపకాల దొంతరలో భద్రపరచుకున్నారు. పర్యాటక ప్రాంత సందర్శనలో భాగంగా ఈ టూర్ జరిపినట్లు ప్రిన్సిపాల్ రమేశ్‌రావు పేర్కొన్నారు.

సీపీ శ్వేతకు శుభాకాంక్షలు

కోహెడ(హుస్నాబాద్): ఆంగ్ల సంవత్సరం 2023ను పురస్కరించుకొని సిద్దిపేట సీపీ శ్వేతకు కోహెడ ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట సీపీ కార్యాలయంలో శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ మహేందర్ ఉన్నారు.

పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి వరం



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

ములుగు(గజ్వేల్): కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు వరం లాంటిదని ములుగు మండల జెడ్పీటీసీ నర్సంపల్లి జయమ్మ అన్నారు. మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లమ్మలింగం, ఉపసర్పంచ్ బాబుగౌడ్ పాల్గొన్నారు.

కేంద్రంపై ఒత్తిడి తేవాలి



వినతిపత్రం అందిస్తున్న మంద కృష్ణమాదిగ

సిద్దిపేటజోన్: ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పక్షాన కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేయాలని మంత్రి హరీశ్‌రావును ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందించారు. అదేవిధంగా పోలీస్ రిక్రూట్‌మెంట్ సడలింపు విషయంలో ఎస్సీలకు న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట సిద్దిపేట జిల్లా ఎంఎస్పీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

సబ్‌కోర్టుతో కక్షిదారులకు ఎంతో మేలు

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న న్యాయవాదులు

హుస్నాబాద్: హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు మంజూరైన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను కలిసి న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. సబ్‌కోర్టు కావాలని దాదాపు నెలరోజుల పాటు న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ.. హుస్నాబాద్‌కు సబ్‌కోర్టు మంజూరు కావడంతో క్షిదారులకు ఎంత మేలు జరుగుతుందన్నారు. కోర్టు పరిధిలోకి వచ్చే కేసులన్నీ ఇక్కడే పరిష్కరించుకోవడంతో పాటు క్షిదారులకు సమయం, డబ్బులు వృథా కాకుండా న్యాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిని మల్లేశం, ఏజీపీ కన్నోజు రామకృష్ణ, న్యాయవాదులు బద్దిపడిగ రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చిత్తారి హన్మయ్య, బాకం సంపత్, ఎల్లారెడ్డి, రవికుమార్, దీకొండ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ అధికారులు

క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను ఏసీపీ సతీశ్, సీఐ కిరణ్, ఎస్సై శ్రీధర్‌లు పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకముందు వేలేరు మండలంలోని ఎర్రబెల్లి, కన్నారంకు చెందిన 9 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి



కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల నాయకులు నిబద్ధతతో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ కోరారు. మంగళవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని మర్రిచెట్టు వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం కల్పించడంలో ముందుండాలని ప్రజాప్రతినిధులను, సీనియర్ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పార్టీ విస్తృత పరచాలని ఆయన పిలుపునిచ్చారు. అతిత్వరలో గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి కానున్నాయని, ప్రాజెక్టు పనులకు భూ నిర్వాసితులు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారన్నారు. ఈ నెల 25 తర్వాత గ్రామాల్లో పర్యటించనున్నట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో సర్పంచ్ దినేశ్‌రెడ్డి చేరిక

మండలంలోని కుందనవానిపల్లి సర్పంచ్ అన్నాడీ దినేశ్‌రెడ్డి ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఆయనకు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు లక్ష్మి, జెడ్పీటీసీ భూక్య మంగ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసర్ల అశోక్‌బాబు, మాజీ జెడ్పీటీసీ మాలోతు భీలునాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు గాయం

మండల విస్తృతస్థాయి సమావేశానికి సమావేశానికి ఎమ్మెల్యే హాజరైన క్రమంలో మండల నాయకులంతా స్వాగతం పలికేందుకు ఒక్కసారిగా పోటీపడ్డారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కారు డోర్ కాలుకు తగలడంతో స్వల్పంగా గాయమై రక్తస్రావం అయింది. దీంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యం చేయించుకొని సమావేశానికి వచ్చారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

హుస్నాబాద్: అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతోనే ఎమ్మెల్యేగా మీ ముందుకు వచ్చి మాట్లాడుతున్నాని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లోఎన్నారై తగరపు నరేశ్ సౌజన్యంతో భీమ్ హ్యాండ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన ఫ్లోరైడ్ రహిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకొని సబ్ ఇంజినీర్ ఉద్యోగం సాధించిన తాడూరి ప్రతిమను శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు హరీష్, కొంకట నళినిదేవి, దొడ్డి శ్రీనివాస్, రవి, దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రమౌళి, సొసైటీ సభ్యులు గడిపె కొమురయ్య, రవీందర్, మాచర్ల శ్రీనివాస్, గణేశ్, చిరంజీవి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కొండపాక(గజ్వేల్): గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల కోసం కేంద్రం నుంచి విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగచాటుగా కాజేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ వాసరి లింగారావు ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రమైన కొండపాకలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ము మల్లికార్జున్, చిరంజీవీ, బ్రహ్మం, సిద్దులు, ఆరీఫ్, పెరుగు తిరుపతి, వెంకట్, బాలు తదితరులు పాల్గొన్నారు.

సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి



ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పిస్తున్న సభ్యులు

గజ్వేల్‌రూరల్: ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. ఆర్టీసీ ఏర్పడి 90 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఎండీ సజ్జనార్‌ల పర్యవేక్షణలో ఆర్టీసీ కల్పిస్తున్న సేవలు, రాయితీలను వివరిస్తూ ఆర్టీసీ కళాజాతా బృందం మంగళవారం గజ్వేల్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా ప్రయాణికులకు ఆర్టీసీ ద్వారా అందిస్తున్న సేవలను వివరిస్తున్నామన్నారు. జీపీపీ(గజ్వేల్–ప్రజ్ఞాపూర్) ఆర్టీసీ డిపో పరిధిలోని రూట్లలో కళాకారుల బృందం ఆటపాటల ద్వారా ప్రజలకు ఆర్టీసీ అందిస్తున్న సేవలను వివరించనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాజాతా బృందంతో పాటు జీపీపీ ఆర్టీసీ డిపో ఎస్‌టీఐ కనకలక్ష్మి, సిబ్బంది నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలు పెంచాలి



నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న ఏపీడీ ఓబులేశ్

హుస్నాబాద్‌రూరల్: మన ఊరు నర్సరీల్లో గ్రామానికి కావాల్సిన రకరకాల మొక్కలను పెంచాలని ఏపీడీ ఓబులేశ్ అన్నారు. మంగళవారం పోతారం(ఎస్), తోటపల్లి గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక్క మొక్క ఎండకుండా రోజూ నీళ్లు పట్టించాలన్నారు. మొక్కలు నాటేందుకు కావాల్సిన బ్యాగ్‌లను సిద్ధం చేసుకొని విత్తనాలను అందుతెచ్చుకోవాలని చెప్పారు. గ్రామాల్లోని ప్రభుత్వ భూములను గుర్తించి అక్కడ అటవీ తలపించే విధంగా మొక్కలను నాటించాలని చెప్పారు. వీరి వెంట టీఏ పరశురామ్, కార్యదర్శులు ఎల్లయ్య, లలితలు ఉన్నారు.

విద్యాబోధనలో గుణాత్మక మార్పులు అవసరం

ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, రఘోత్తంరెడ్డి



మర్కూక్(గజ్వేల్): టీఎల్‌ఎం మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి



మద్దూరు(హుస్నాబాద్): మాట్లాడుతున్న తహసీల్దార్ భూపతి

మర్కూక్(గజ్వేల్): విద్యాబోధనలో గుణాత్మక మార్పులు అవసరమని ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, రఘోత్తంరెడ్డి అన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్‌లోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లోని మండల స్థాయి టీఎల్‌ఎం మేళాను నిర్వహించారు. మేళాకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాబోధనలో గుణాత్మకమైన మార్పులు తీసుకురావాలని, బోధన అభ్యసన సామగ్రిని చక్కగా వినియోగిస్తే మంచి ఫలితాలు రాబట్టొచ్చన్నారు. తెలుగు ఇంగ్లిష్, గణితం పరికరాల పరిజ్ఞానంలో మొదటి రెండు స్థానాలు పొందిన పాఠశాల ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, నాచారం డైరెక్టర్ నాగరాజు, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్థమయ్యే రీతిలో బోధన చేయాలి

మద్దూరు(హుస్నాబాద్): ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనలు చేయాలని తహసీల్దార్ భూపతి అన్నారు. మంగళవారం మండలంలోని గాగ్గిళ్లాపూర్ గ్రామంలో మండల స్థాయి టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అన్ని పాఠశాల ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్‌ఎమ్ ప్రదర్శనను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో రైతుబంధు మండల కోఆర్డినేటర్ సంతోష్‌కుమార్, సర్పంచ్ కృష్ణవేణిచంద్రమౌళి, ఎంఈవో నర్సింహారెడ్డి, మద్దూరు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన చేసే సమయంలో టీచింగ్ లర్నింగ్ మెటీరియల్‌దే కీలక పాత్ర అని ఎంపీపీ తలారి కీర్తన అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ మేళా(టీఎల్‌ఎం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సిద్దప్ప, మల్లన్న ఆలయ చైర్మన్ భిక్షపతి, హెచ్‌ఎంలు రమేశ్, అశోక్, రంగరావు, స్వరూపరాణి, హనుమంతరెడ్డి, త్రివిక్రమశర్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ సతీష్, బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్దిపేటరూరల్: ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ విద్యార్థులకు అర్థమయ్యేలా సులభతరంగా ఉందని ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ ఉపాధ్యాయులను ప్రశంసించారు. మంగళవారం నారాయణరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదవరెడ్డి, సర్పంచ్ యాదగిరి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సంతోష్‌కుమార్, హెచ్‌ఎంలు కనకయ్య, పద్మయ్య, నర్సింహారెడ్డి, రామలింగం పాల్గొన్నారు.